# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



పిల్లుట్లలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీతాలక్ష్మారెడ్డి

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**

శివ్వంపేట, అక్టోబర్ 2 : బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాల క్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఇటీవల మృతిచెందిన కమ్మరి భాస్కర్, పెద్దపులి సాయికి రణ్, బండారి సత్యమ్మ కుటుంబాలను, గుండ్లపల్లి గ్రామంలో ఎలకంటి రాజమ్మ, తాళ్ల నారాయణగౌడ్, మాజీ సర్పంచ్ తాటి లలిత కిష్టయ్య కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు అల్మాయిపేట ఎల్లం, గొల్ల చంద్రకళ శ్రీశైలం యాదవ్, గైనిబైటి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు అశోక్ రెడ్డి, పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, పోతరాజు బాబూరావు,ఎంపీటీసీ ఆకుల ఇంది ర శ్రీనివాస్, బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, బీఆర్ఎస్ నాయకులు నాయిని దామోదర్‌రెడ్డి, చింత స్వామి, కంటాల రాజేశ్ గుప్తా, స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, సిలువేరి ఆంజనేయులు, సత్యం గౌడ్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గూడూరు యాదగౌడ్, మర్రి మహేందర్ రెడ్డి, గొర్రె మహిపాల్ రెడ్డి, కమ్మరి వెంకటేశ్, గౌడసంఘం అధ్యక్షుడు బుర్ర పోచగౌడ్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు పిల్లి శివకుమార్, జనుముల గణేశ్, చింత భాగయ్య, బుర్ర అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో..**

వెల్దుర్తి,అక్టోబర్ 2 : మాసాయిపేట మండల పరిధిలోని కొప్పులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కిషన్‌గౌడ్‌ను సోమవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి పరామర్శించారు. మాజీ సర్పంచ్, కిషన్‌గౌడ్ తల్లి సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె వెంట మాసాయిపేట సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజు, సొసైటీ డైరెక్టర్ నర్సింహులు తదితరులు ఉన్నారు.

## పండ్లతోటలకు దరఖాస్తు చేసుకోవాలి



మనోహరాబాద్ మండలం కొనాయిపల్లి పీటీలో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

మనోహరాబాద్, అక్టోబర్ 2 : రైతులు తమ వ్యవసాయ పొలాల్లో పండ్లతోటలను పెంచుకుని ఆర్థికంగా ఎదిగేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ ముదిరాజ్ అన్నారు. మనోహరాబాద్ మండలం కొనాయిపల్లి పీటీలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. రైతులు తమ వ్యవసాయ పొలాల్లో పండ్లతోటలను పెంచాలనుకుంటే ప్రభుత్వం ఉచితంగా మొక్కలను అందించడంతో పాటు మొక్కలను నాటిన నాటి నుంచి నాలుగు సంవత్సరాల వరకు మొక్క ఎదుగుదలకు అయ్యే ఖర్చును అందజేస్తుందన్నారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం ఇంకుడుగుంతలు, పశువుల షెడ్లు, గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు రాజీనామా



మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

చేగుంట,అక్టోబర్ 2 : మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు జె. వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. చేగుంట మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో తన రాజీనామా విషయాన్ని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం 30 ఏండ్లుగా నిబద్ధత కలిగిన కార్యకర్తగా పని చేశానని, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కంటిరెడ్డి తిరుపతిరెడ్డికి జరిగిన అన్యాయం, మోసానికి నిరసనగా కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షపదవితో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాని త్వరలో ఏ పార్టీలో చేరేది ప్రకటిస్తానని వెంకట్‌రెడ్డి తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



మెదక్ అర్బన్ : ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

మెదక్ అర్బన్, అక్టోబర్ 2 : మన పరిసరాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి పురస్కరించుకొని స్వచ్ఛత హై సేవ కార్యక్రమాన్ని రాందాస్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను వాడకుండా స్టీలు పాత్రలనే వాడాలని వార్డు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ జానకిరాం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### కొల్చారంలో..



కొల్చారంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

కొల్చారం, అక్టోబర్ 2 : పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రజల భాగస్వామ్యంతోనే పరిసరాల పరిశుభ్రత సాధ్యమవుతుందని కొల్చారం సర్పంచ్ కరెంటు ఉమాదేవి అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలో సోమవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులు ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నింగోళ్ల చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, సొసైటీ చైర్మన్ మనోహర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణాగౌడ్, రాజాగౌడ్, పట్లోరి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేద్దాం

**సుతారిపల్లి గ్రామ సభలో తీర్మానాలు**



సుతారిపల్లిలో నిర్వహిస్తున్న గ్రామ సభలో పాల్గొన్న పాలకవర్గ సభ్యులు

రామాయంపేట రూరల్, అక్టోబర్ 2 : గ్రామంలో అభివృద్ధి పనులు గుర్తించి పూర్తి చేద్దామని రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామంలో అధికారులు,గ్రామ పంచాయితీ పాలకవర్గం గ్రామ సభ నిర్వహించి తీర్మానం చేసింది. సోమవారం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2023-24 సంవత్సరానికి గ్రామంలో చేయాల్సిన పనులను గుర్తించినట్లు తెలిపారు. సర్పంచ్ రాగి సంధ్య ఉమా మహేశ్వర్, పంచాయతీ కార్యదర్శి పద్మ, పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుల నిమజ్జనం



మల్కాపూర్‌లో వినాయక నిమజ్జనంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కొల్చారం, అక్టోబర్ 2 : మండల పరిధిలోని ఎనగండ్లలో హనుమాన్ మందిర్‌పై బాల గణేశ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జనం సోమవారం తెల్లవారుజామున ఘనంగా జరిగింది. వివిధ పూలతో ట్రాక్టర్‌ను అలంకరించి గ్రామంలోని వీధుల గుండా ఊరేగించారు. అనంతరం మామిడి చెరువులో నిమజ్జనం చేశారు. బాల గణేశ్ వినాయక మండలి సభ్యులు శ్రీధర్‌గౌడ్, నరేశ్ గౌడ్, యాదాగౌడ్, శ్రీకాంత్, వినయ్, రమేశ్, నాగరాజు, అనిల్ కుమార్, కృష్ణమూర్తి, హరీశ్, అక్షయ్, రాఖీ, దిలీప్ పాల్గొన్నారు.

**తూప్రాన్‌లో..**

తూప్రాన్, అక్టోబర్ 2 : తూప్రాన్ మండలంలోని ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో వినాయక నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. యువకుల నృత్యాలు, మహిళల బతుకమ్మ కోలాటాలు, చిన్నారుల ఆటపాటలతో గణనాథుడి నిమజ్జన కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి తూప్రాన్ ఎస్సై శివానందం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినాయక భక్త బృందం సభ్యులు ఎస్సైని సన్మానించారు. అనంతరం జరిగిన లడ్డూ వేలంలో ఉప సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ రూ. 36 వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహదేవి నవీన్, ఎంపీటీసీ పంజాల వెంకటమ్మ, ఫ్యాక్స్ డైరెక్టర్ గోపి, జింక శేఖర్, కరుణాకర్ రెడ్డి, భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట, అక్టోబర్ 2 : చిన్నశంకరంపేటతో పాటు వివిధ గ్రామాల్లో గణేశ్ నిమజ్జనాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

## రామలింగారెడ్డి సేవలు చిరస్మరణీయం



చేగుంట గాంధీ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్

చేగుంట, అక్టోబర్ 2 : పేద ప్రజల ఆశాజ్యోతి దివంగత దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సేవలు చిరస్మరణీయమని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన చేగుంటలోని గాంధీ చౌరస్తా వద్ద ఆదివారం రామలింగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీఆర్ఎస్ పట్టణశాఖా అధ్యక్షుడు ఎర్ర యాదగిరి, నాయకులు పల్లె క్రాంతి కుమార్,మ్యాకల జయరాములు,నరేశ్, లక్ష్మణ్, సంద్రుగు రవి, అన్నం రవి, వజరి శ్రీనివాస్, రాజేశ్ ఉన్నారు.

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

రామాయంపేట, అక్టోబర్ 2: అప్పుల బాధ భరించలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. రామాయంపేట పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గడ్డం యాదగిరి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో కొన్ని రోజులుగా ఆర్థిక సమస్యలతో మానసికంగా బాధ పడుతున్నాడు. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యులు ఇంట్లోకి వచ్చేసరికి దూలానికి మృతదేహం కనిపించింది. వెంటనే స్థానికంగా ఉన్న వైద్యుడిని సంప్రదించగా అప్పటికే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. గడ్డం యాదగిరి మృతి చెందడంతో కాట్రియాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రజిత్ తెలిపారు.

## ఆర్థిక సాయం

చిన్నశంకరంపేట, అక్టోబర్ 2 : బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సౌజన్యంతో సర్పంచ్‌లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమవారం చందాపూర్ గ్రామానికి చెందిన కిషన్, అంబాజీపేట గ్రామానికి చెందిన శ్రీనివాసులు మృతిచెందగా బాధిత కుటుంబానికి ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున అంద జేశారు. వారివెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



గాంధీ జయంతి సందర్భంగా సోమవారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పారిశుధ్యంలో ఉత్తమ సేవలందించిన కార్మికులను సన్మానించి వారికి జ్ఞాపికలను అందజేశారు.-తూప్రాన్, అక్టోబర్ 2